www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్ కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం



| సంపుటి : 13 | సంచిక : 266 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15, సోమవారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 266 | Rangareddy | Editor : Yela.Purushotham | 15, Monday, December, 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి... ఆశీర్వదించండి

- నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలందించడమే తమ లక్ష్యం
- మాల్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 ( నగరనిజం ) : సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి చేసి చూపిస్తానని మాల్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ అన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ నాయకులు, మద్దతు దారులతో కలిసి బ్యాట్ గుర్తుకు ఓటు... ప్రగతికి చోటు అంటూ ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ...గ్రామ సమస్యలు, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందిస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధులు విడుదల చేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గల్లిగల్లీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకి చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారూ. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కావున ఓటర్లంతా మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నగరనిజం జిల్లా అనుబంధం

## బెన్నూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేయండి

- సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేసిన
- ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళారెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 14::: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో యాలాల మండలం బెన్నూర్ గ్రామపంచాయతీ సర్పంచుగా మంజుల, ఉపసర్పంచుగా రాఘవేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. వారు ఆదివారం రోజు ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బుయ్యని సరళా రెడ్డి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా సరళరెడ్డి మాట్లాడుతూ బెన్నూర్ గ్రామాభివృద్ధికి బాధ్యతయుతంగా ఐదేళ్లు కష్టపడి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బర్త్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్.బీ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్

- చిన్న పిల్లలతో పాటు మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ
- వైద్య శిబిరానికి హాజరైన 300 మంది ప్రజలు
- ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించిన డాక్టర్ శశికాంత్




రాజేంద్రనగర్,డిసెంబర్ 14(నగరనిజం ప్రతినిధి):దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని డాక్టర్ పులిపాటి శశికాంత్ సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతూ ఉండడం శారీరక శ్రమ తగ్గుతుండడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని డాక్టర్ శశికాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్బీ నగర్ లో బర్త్ కేర్ హాస్పిటల్ మరియు ఆర్కాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్నారులు, మహిళల కోసం ప్రత్యేకించి నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బీపీ, షుగర్ నుండి మొదలుకొని తదితర సాధారణ రోగాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ శశికాంత్, డాక్టర్ నవనీత్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ దీపికా రెడ్డి, డాక్టర్ వినయ్ బాబు, డాక్టర్ నాగేష్ పర్యవేక్షణలో నిర్వహించినఈ వైద్య శిబిరానికి దాదాపు 300 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ శశికాంత్.... మనిషి ఆహారపు అలవాట్లు మారుతుండడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. రోగాలు దరిచేరకుండా ఉండాలి అంటే తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని డాక్టర్ శశికాంత్ సూచించారు. ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని, అందువల్ల మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటూ సంతోషంగా ఉండేలా చూసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశం తోనే ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని డాక్టర్ శశికాంత్ వెల్లడించారు. హెల్త్ క్యాంపు ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ రోడ్ లో అగ్ని ప్రమాదం

- ఈ ఘటనలో అద్దెకు ఉంటున్న ఉపేందర్ అనే బైక్ మెకానిక్ షాపు దద్దమ్మయింది
- బాధితులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్పల్లి డిసెంబర్ 14,(నగర నిజం ప్రతినిధి) :కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మున్సిపల్ ఆఫీస్ రోడ్ ప్రగతి నగర్ రోడ్ నెం.1 ఎదురుగా ఉన్న ప్రేమ్ అనే వ్యక్తి ఇంటిలో నిన్న ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి ఇంటి తో పాటు అద్దెకు ఉన్న ఉపేందర్ అనే బైక్ మెకానిక్ షాప్ మంటల్లో దగ్ధమైన విషయం తెలుసుకున్న టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సంఘటన స్థలాని పరిశీలించి బాధితులను ఓదార్చి స్థానిక కూకట్ పల్లి తహసీల్దార్ కి ఫోన్ చేసి మాట్లాడి సంఘటన స్థలాని పరిశిలించమని చెప్పి బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేసారు,ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, తూము సంతోష్, సప్పిడి భాస్కర్, తూము కొండల్, విజయ్, ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం

- అయ్యప్ప స్వామి దీవెనలు తాండూరు నియోజకవర్గంపై ఉండాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 14:::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలోశ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ మహా పడి పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు మరియు భక్తులు.అయ్యప్ప స్వాముల నృత్యాలు, భక్తుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.స్వామి వారి సంకీర్తనలు, భజనల మధ్య అయ్యప్ప స్వామి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్ప స్వామి నామస్మరణతో తాండూరు పట్టణం మార్మోగింది.అయ్యప్ప స్వామి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో బుయ్యని కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అటల్ ఆశయం మోదీ తో సుసాధ్యం

- అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



రేపల్లె డిసెంబర్ 14 (నగరనిజం న్యూస్ ) రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ఆదేశాలతో బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండమూది బంగారు బాబు సూచనలతో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 25 వరకు బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర పోస్టర్ను రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ మరియు రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ మట్టి భాస్కరరావు చేతుల మీదుగా అటల్ మోది సుపరిపాలన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జిగా జక్కా శ్రీనివాసరావు రేపల్లె టౌన్ ప్రెసిడెంట్ వాకా శివరాం ప్రసాద్ రేపల్లె రూరల్ ప్రెసిడెంట్ ఏమి నేని డేనియల్ నిజాంపట్నం మండల ప్రెసిడెంట్ బొర్రా జయ రామకృష్ణ రేపల్లె టౌన్ మాజీ అధ్యక్షులు అన్నం సాయి వరప్రసాద్ అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, మోపిదేవి శ్రీనివాసరావు, రేపల్లె జనరల్ సెక్రటరీ సురేష్, సీనియర్ నాయకులు కిషోర్ బాబు, పాల్గొన్నారు.

నగరనిజం

15 సోమవారం,డిసెంబర్,2025

## యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న చేగూర్ అయ్యప్ప భక్తులు



షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) : నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు యాదాద్రి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ యాత్రలో రియల్ ఎస్టేట్ వ్యాపారి స్వరత్వం రెడ్డి, వి. శ్రీనివాస్ చారి, వార్డు నెంబర్ పబ్బే శేఖర్, బంటా రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్ శ్రీకాంత్, ఎర్రోళ్ల నరసింహతో పాటు పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. దర్శనానంతరం స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు ఆధ్యాత్మిక సంతృప్తిని వ్యక్తం చేశారు.

## మానసిక వ్యాధిగ్రస్తులకు చేసే సేవ మాధవ సేవతో సమానం






నాగోల్ డిసెంబర్ 14 (నగర నిజం)మానసిక రుగ్మతతో బాధపడే వారికి చేసే సేవ మాధవ సేవతో సమానమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. సందర్భంగా మీన్స్ మెడికల్ ఎడ్యుకేషన్ నేచర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, హోమియోపతి కళాశాల రామంతపూర్ ప్రిన్సిపల్ లింగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనాథలకు ఎమ్మెల్యే, ప్రిన్సిపల్ హోం నిర్వాహకులు జ్ఞాన ప్రకాష్ తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్న ఓల్డ్ ఏజ్ హోమ్ గా ప్రారంభమైన మీన్స్ ఇప్పుడు మానసిక రోగులకు సేవలందించే ఒక ట్రస్ట్ గా ఎదగడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో సొంత కుటుంబీకులు కూడా పట్టించుకోని వారిని మీన్స్ మెంటల్ హెల్త్ కేర్ పట్టించుకుని వారికి సేవలందించి నయం చేసి వారికి ఉజ్వల భవిష్యత్తు అందిస్తుందని కొనియాడారు. దీన్ని ఇంత అద్భుతంగా నడుపుతున్న డాక్టర్ జ్ఞాన ప్రకాష్ ని ఆయన మెచ్చుకున్నారు. వీరికి ఎలాంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తెస్తే తక్షణమే ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసు నామ పాటలతో కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది.

## రామారావు పల్లె సర్పంచ్ గా కోటే రాజేందర్




**రాయికల్ డిసెంబర్ 14 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామారావు పల్లె గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోటె రాజేందర్ విజయం సాధించారు. తన ప్రత్యర్థి వీర మల్లయ్య పై 20 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.**

## ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 50 వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

- **అన్నదాత , పడిపూజ ప్రభులు అలుగు పెల్లి ఉపేందర్ రెడ్డి ప్రసన్న లత , విశ్వరాజ్ భార్గవి పడి పూజ కుటుంబ సభ్యులు, దంపతులు**

మన్సూరాబాద్, డిసెంబర్ 14, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

## పెద్దతూప్ర సర్పంచ్ గెలుపుతో నాకు సంబంధం లేదు - మాజీ సర్పంచ్ రమేష్



రాజేంద్రనగర్,డిసెంబర్ 14(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ నేత అంకం సుమలత రాజు యాదవ్ తో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆ గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన అంకం సుమలత రాజు యాదవ్ కు తాను అభినందనలు తెలిపినట్లుగా ఓ దినపత్రికలో వచ్చిన వార్తను ఆయన తీవ్రంగా ఖండించారు. తాను ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపిన మాజీ సర్పంచ్ రమేష్..... పెద్దతూప్ర సర్పంచ్ గా ఎన్నికైన సుమలత రాజు యాదవ్ తో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. తాను గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికీ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రమేష్ స్పష్టం చేశారు రమేష్ స్పష్టం చేశారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సుమలత రాజు యాదవ్ ను తాలు అభినందించినట్లుగా ఓ దిన పత్రికలో వచ్చిన వార్తలో ఎలాంటి నిజం లేదని మాజీ సర్పంచ్ రమేష్ తేల్చి చెప్పారు.

## ఉప్పు మడుగు సర్పంచ్ గా కొత్తకొండ రోజా నవీన్




**రాయికల్ డిసెంబర్ 14(నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారు కొత్తకొండ రోజా నవీన్ సర్పంచ్ గా గెలిచారు. ఉప్పు మడుగు గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేస్తానని, తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని రోజా నవీన్ అన్నారు.**

## హయత్‌నగర్‌లో ఫిటోన్జ్ యునిసెక్స్ సెలూన్ ఘన ప్రారంభం



హయత్ నగర్, డిసెంబర్ 14, (నగర నిజం) హయత్‌నగర్, కుంట్లూరు రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిటోన్జ్ యునిసెక్స్ సెలూన్ను మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, బీఆర్ఎస్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్, మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన సేవలను అందుబాటు ధరల్లో అందించేలా ఈ సెలూన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హెయిర్, బ్యూటీ, టాటూస్, బ్రైడల్ మేకప్‌తో పాటు అన్ని రకాల ఆధునిక హెయిర్ స్టైల్స్ ఒకే చోట లభించడం విశేషమని పేర్కొన్నారు. సెలూన్ నిర్వాహకులు దాసరి ఉపేందర్, శ్రీనిక, చంటి మాట్లాడుతూ, విద్యార్థులు స్టూడెంట్ ఐడీ కార్డు చూపిస్తే రూ.50 డిస్కౌంట్ అందిస్తామని తెలిపారు. పురుషులు, మహిళలకు ప్రత్యేక విభాగాలతో సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. పురుషుల కోసం హెయిర్ కటింగ్ రూ.149, మహిళల హెయిర్ కట్ రూ.349గా నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే పురుషులకు గ్రూమ్ మేకప్, హెయిర్ ట్రీట్మెంట్స్, ఫేషియల్స్, బీర్డ్ ట్రిమ్, హెయిర్ స్పా, ఫ్రూట్ ఫేషియల్స్, క్లీనప్, హైడ్రా ఫేషియల్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మహిళల కోసం బ్రైడల్ మేకప్, ఫేషియల్స్, ఐబ్రోస్, హెయిర్ సర్వీసులు, వాక్సింగ్, పెడిక్యూర్, మేనిక్యూర్, మెహందీ, హైడ్రా ఫేషియల్, లోరియల్ హెయిర్ స్పా సహా అన్ని రకాల స్కిన్ ట్రీట్మెంట్స్ లభిస్తాయని వివరించారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానికులు, బంధుమిత్రులు, వ్యాపారవేత్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లాపూర్ గ్రామ అభివృద్ధిలో ముందుండాలి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) : గ్రామ అభివృద్ధిలో ముందుండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ మామిడి స్వరూప, వార్డు సభ్యులు అక్కి వరుణ్ గౌడ్, డి. సురేందర్ రెడ్డి, చిర్ర ప్రశాంత్, చిర్ర సంతోష్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా, పూలమాలతో సన్మానం నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి పాలనతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సర్వి చిన్నారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు ఘన సన్మానం



షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) : కొత్తూరు మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకు గ్రామస్తులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి, మల్లాపూర్ తాండ సర్పంచ్ బోకుల శ్రీరాములు, మక్తగూడ గ్రామ సర్పంచ్ మీనాక్షి దశరత్ నాయక్‌లతో పాటు ఉప సర్పంచులు రాములు గౌడ్, శంకర్ నాయక్‌లను పూలమాలలు, శాలువాలతో రెడ్డిపాలెం గ్రామస్తులు సన్మానించారు. అలాగే ముఖ్య అతిథి పిన్నింటి మధుసూదన్ రెడ్డిని కూడా ఘనంగా అభినందించారు.అనంతరం నూతన సర్పంచుల గౌరవార్థం గ్రామస్తులు అల్పాహార ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నూతన సర్పంచులు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, బీ. జర్జీ రెడ్డి, మాజీ సర్పంచులు కట్నా రాజు, రవి నాయక్, రాజు గౌడ్‌తో పాటు రెడ్డిపాలెం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడిచేడ్ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం



గజ్వేల్ మండలం, డిసెంబర్ ,14,(నగర నిజం): పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన అశోక్ రెడ్డిని ఆదివారం ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి,పి సీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది అశోక్ రెడ్డి పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం సంతోషంగా ఉందని,గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు

## నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి

- **చిన్న కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిని లింగాల బద్దెమ్మ సత్తయ్యను గెలిపించండి**



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్ ,14,(నగర నిజం): చిన్న కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగాల బద్దెమ్మ సత్తయ్య ను వారితోపాటు వార్డు సభ్యులను కత్తెర గుర్తుకు,వార్డ్ సభ్యుల గుర్తుల మీద గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ చిన్న కిష్టాపూర్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మా యొక్క అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉచిత రేషన్ కార్డ్, సన్నబియ్యం ,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఇందిరమ్మ చీరలు, ఉచిత కరెంటు, పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ సేవే లక్ష్యంగా పనిచేస్తామని తెలుపుతూ గ్రామ ప్రజలకు ప్రతి నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీను గౌడ్, కరుణాకర్, భాను, ఐలయ్య ,నీలమ్మ, లక్ష్మి, మణెమ్మ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారుద.

నగరనిజం



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆకుల భద్రప్ప ను గెలిపించండి

• నిరంతరం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా





కుకునూర్ పల్లి మండలం, డిసెంబర్ ,14,(నగర నిజం): తిప్పారం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆకుల భద్రప్ప ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆకుల భద్రప్ప కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఆకుల భద్రప్ప మాట్లాడుతూ రాజకీయంగా గతంలో2006-2019 రెండు పర్యాయాలు సర్పంచ్ గా పని చేశానని అన్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన పథకాల ద్వారా గ్రామంలో మహిళ భవనము, సిసి రోడ్లు, అంగన్వాడి భవనము, వీధిలైట్లు, గ్రామాన్ని అభివృద్ధి గతంలో నడిపించినాను. గ్రామ ప్రజల కోరిక మేరకు మళ్ళీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు.గతంలో సర్పంచ్ గా ఉండి గ్రామంలోని ప్రజలకు ఎన్న లేని సేవలు చేసి ప్రజల యొక్క గుర్తింపు పొందానని తెలిపారు. ఇప్పుడు గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సువర్ణ అవకాశాన్ని మాకు కల్పిస్తే గ్రామ అభివృద్ధికి సేవ చేసుకుంటానని నా యొక్క జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని,ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ బి ఆర్ఎస్ అధ్యక్షులు శరణప్ప, సాయి పటేల్ ,తాబేజ్, అశోక్, సురేష్, ఈశ్వరప్ప, వార్డు సభ్యులు స్వామి, భారతమ్మ, రాజమణి, రాజు, సురేష్, కర్ణాకర్, నవీన్, ఇంద్ర, నాగజ్యోతి,పుష్పలత, భారతమ్మ, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాలిగామ సర్పంచ్ సునీత ఆంజనేయులు గౌడ్ కు ఘన సన్మానం



గజ్వేల్ మండలం, డిసెంబర్ ,14,(నగర నిజం): జాలిగామ గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ ను ఆదివారం వారి స్వగృహంలో వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాలిగామ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ కు వారి బృందానికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపి జాలిగామ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని రాష్ట్రంలోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు వేసుకుంటూ అందరితో మమేకమై మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సురేష్ గౌడ్, కవిందర్, నాని, తదితరులు పాల్గొన్నారు

# అంతారం సర్పంచ్ గా జుట్టు రామస్వామి ఎన్నిక

• 76, ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులపై ఘన విజయం






చేవెళ్ల ,డిసెంబర్ 14 ,(నగరనిజం) ,:చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన జుట్టు రామస్వామి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. వృత్తిరీత్యా రిపోర్టర్‌గా పనిచేస్తున్న జుట్టు రామస్వామి, ఈసారి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో ప్రజల మద్దతు పొందారు. అంతారం గ్రామం ఎస్సీ రిజర్వ్ కావడంతో ఆయన పోటీకి దిగగా, ప్రజలు విశ్వాసంతో ఆయనకు పట్టం కట్టారు.ఎన్నికల్లో పోటీ తీవ్రంగా సాగినప్పటికీ, చివరికి జుట్టు రామస్వామి 76 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులపై విజయం సాధించారు. గ్రామ సమస్యలపై అవగాహన, ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండటం, నిజాయితీగల సేవా భావమే తన విజయానికి కారణమని ఆయన తెలిపారు.ఈ విజయం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, జుట్టు రామస్వామి తో పాటు కావాలి వెంకటేశ్ బాబు ను అభినందించారు. ఉప సర్పంచ్ గా కావలి వెంకటేశ్ బాబు ఎన్నికయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని జుట్టు రామస్వామి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# చేగుర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్ కు ఘన సన్మానం చేసిన,బుగ్గోనీగూడ గ్రామ వార్డు నెంబర్ బుగ్గ భాస్కర్,





షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన చేగుర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్‌లను వార్డు నెంబర్ బుగ్గ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్, ఉప సర్పంచ్‌లు సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుల్ల రామచంద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలిచ్చిన పదవిని బాధ్యతగా భావించండి

• పంచాయతీల అభివృద్ధికి సహకరిస్తాం

• ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 14:::సర్పంచులుగా ప్రజలు గెలిపించిన అభ్యర్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. యాలాల మండలం కొకట్ గ్రామ సర్పంచ్ గా గెలిచిన బి. రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎం.నరేష్ తోపాటు వార్డు సభ్యులు వెంకటయ్య, భీమ్ రెడ్డి, మహమ్మద్ తదితరులు సీనియర్ నాయకులతో కలిసి మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలవేసి, స్వీట్ తినిపించి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల కు మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి ముళ్ళ కిరీటం లాంటిదని గ్రామంలో ప్రతి సమస్య పై స్పందించాలని ఆయన సూచించారు. కొకట్ అభివృద్ధికి సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి కోసం అవసరమైన నిధులు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఏ శంకర్, మాజీ ఎంపిటిసి హనుమప్ప, మాజీ సర్పంచులు శంకర్ రెడ్డి, బాజరప్ప, సీనియర్ నాయకుడు తప్పేటి శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎల్ఐసి వెంకటయ్య, ముస్తఫా, మాల భీమప్ప, మధుసూదన్ రెడ్డి తదితరులు ఆయనతో ఉన్నారు.

# నోడల్ అధికారిపై చర్యలు చేపట్టి, నిరుద్యోగులకు న్యాయం చేయాలి

• ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి

నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 14::తాండూర్: వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అతిథి అధ్యాపక పోస్టులను ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా నోటిఫికేషన్ వేసి పోస్టులను భర్తీ చేయాలని (తీసుకోవాలని) తాండూరు ప్రజా సంఘాలు, అన్ని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాకు నాలుగు కళాశాలలు రావడం సంతోషకరమని.. కానీ, అతిథి అధ్యాపక పోస్టులను నోడల్ అధికారి శంకర్ నాయక్ తన ఇష్టారాజ్యంగా అంగట్లో సరుకులు మాదిరిగా.. పోస్టులను అమ్ముకోవడం చాలా బాధాకరమని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా జిల్లా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.వెంటనే నోడల్ అధికారిపై చర్యలు చేపట్టి, నిరుద్యో గులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడులు

• ముగ్గురు వ్యక్తులు రిమాండ్



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 14:: రైలులో గంజాయిని తరలించి అమ్మకాలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. ఎక్సైజ్ అధికారులు. జిల్లా మద్య నిషేధ, ఆబ్కారి అధికారి విజయ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. రైలులో గంజాయిని ముగ్గురు వ్యక్తులు అమ్ముతున్నారని సమాచారంతో.. వికారాబాద్ డిటిఎఫ్, తాండూరు వికారాబాద్ పరిగి ఎస్హెచ్ఓ లు దాడులు నిర్వహించి తాండూరు రైల్వే స్టేషన్ లో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి నుంచి 7.6కిలోల గంజాయి, 366గ్రామ్స్ గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం హవేరీ జిల్లా కి చెందిన మహమ్మద్ జిలాని, మహమ్మద్‌సైఫ్ సావేకరి, ఒడిస్సా రాష్ట్రం కటక్ జిల్లాకు చెందిన శిశ్రు కుమార్ బెహ్రాలపై కేసు నమోదు చేసుకుని.. ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కి తరలించారు. ఈ దాడుల్లో ఎ ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి,డి టి ఎఫ్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రేమ్ కుమార్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ తాండూర్ ఎస్ ఐ రవికుమార్, పరిగి ఎస్ ఐ సుత్తారి, వికారాబాద్ ఎస్ ఐ వీరాంజనేయలు సిబ్బంది హనుమంతు, రవి కిరణ్, విష్ణు హనుమంతు,మహేష్, రాధిక, భీమయ్య, రవికిశోర్, ఫరీద్ , నర్సింలు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో : నగర నిజం : మనహెూరాబాద్ జీడిపల్లి గ్రామ సర్పంచ్ గా నర్సుగారి కృష్ణ విజయం**

# మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ కు ఘన స్వాగతం





హస్తనాపురం/నగర నిజం: లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వ్యవస్థాపకులు మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ ఆదివారం నాడు ట్రస్ట్ జాతీయ వైస్ చైర్మన్ నంబూరి విజయ శ్రీ చౌదరి నివాసానికి విచ్చేసి అమృత వాక్యాలు అందించారు. ఈ సందర్భంగా నంబూరి విజయ శ్రీ చౌదరి మాట్లాడుతూ మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ తన నివాసానికి రావడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆయనకు ఎంతో ఘన స్వాగతం పలికామని తెలిపారు. నాయకులు భక్తులు, కాలనీవాసులు, పెద్ద ఎత్తున పాల్గొని మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ ని దర్శించుకున్నారని తెలిపారు. అపాయింట్మెంట్ కూడా దొరకని మహారాజ్ ఈ ప్రాంతానికి రావడం చాలా ఆనందంగా ఉందని వారందరూ తెలిపారు.

# నర్సప్పగూడ గ్రామ సర్పంచ్‌కు ఘన సన్మానించిన బైక్ మెకానిక్ మండల అధ్యక్షుడు చందు ముదిరాజ్



షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వర శ్రీనివాస్‌ను కొత్తూరు బైక్ మెకానిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కోడి చేర్ల చెందు ముదిరాజ్ దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌కు శాలువాతో పాటు పూలమాల వేసి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామ సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వృత్తి సంఘాలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బైక్ మెకానికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నర్సప్పగూడ నూతన గ్రామ సర్పంచ్‌కు ఘన సన్మానం



షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్‌ను తోటి మిత్రులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో (కొత్తూరు సాయి సూర్య రిపోర్టర్ గోవింద్ (శ్రీనివాస్) బంటారం వెంకటేష్ గౌడ్, బుగ్గ కుమార్, నరసింహ, బండ మల్లేష్, మంగలి మల్లేష్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ నిరంతరం కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ లో ముస్లిం స్మశాన వాటిక సమస్యల గురించి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన



కూకట్పల్లి డిసెంబర్ 14,(నగర నిజం ప్రతినిధి):ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో మజీద్, స్మశాన వాటిక అధ్యక్షులు జహీర్ విజ్ఞప్తి మేరకు స్మశాన వాటికలో సమస్యల గురించి మండల సతీష్ గౌడ్ పర్యటించడం జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్మశాన వాటికలో కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసినందుకు ముస్లిం పెద్దలు ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి కార్పొరేటర్ సతీష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి భూమిలో రాళ్లు ఉండటంతో బొందలు పెట్టుకోవడానికి ఇబ్బంది అవుతుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది, వాటిని కూడా తీసేసి సమస్య పరిష్కరిస్తానని ఆ రాళ్ళను తీసేసి సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ముస్లిం పెద్దలకు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడు జహీర్. నజీర్ మక్షుత్ నషా సలావుద్దీన్ జఫర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ









ఎల్బీనగర్, డిసెంబర్ 14, (నగర నిజం) ఎల్బీనగర్ చౌరస్తాలోని కామినేని పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఘనంగా ఆవిష్కరించారు అంబాల మల్లేష్ అధ్యక్షతనలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వామి గౌడ్ జై హింద్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వీరుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అంచెలంచెలుగా ఎదిగిన మహా వీరుడు అని అన్నారు సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు. సర్వాయి పాపన్న గౌడ్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి ఒక వీరుడిగా మారారు.పాపన్న గౌడ్ పోరాటాలు అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఆయన ధైర్యసాహసాలు, ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారు ఇప్పటికీ ఆయనను ఒక వీరుడిగా పోరాట యోధుడిగా ఒక మంచినాయకుడిగా స్మరించుకుంటారు. తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో విగ్రహాలు, స్మారక చిహ్నాలు మనకు అడుగున కనిపిస్తాయి. అని అన్నారు వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధన కోసం మనం ఎల్లప్పుడూ ముందు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పంజాల జైహింద్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజు గౌడ్, బోయపల్లి శేఖర్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులు వేములయ్య గౌడ్, బోయపల్లి శ్రీలత గౌడ్, అంబాల మల్లేశం గౌడ్ అధ్యక్షులు పల్లె గణేష్ గౌడ్ వీరమల్ల వెంకటేష్ గౌడ్ కొత్త వెంకటేష్ గౌడ్ బోడిగేస్వామి గాడ్, కొండూరు లక్ష్మీపతి గౌడ్ బోడా వెంకటరమణ గౌడ్ బత్తినీ కిషన్ గౌడ్ రావుల సంతోష్ గౌడ్, గౌని కిషోర్ గౌడ్ బత్తినీ శ్రీనివాస్ గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, సబ్బా రాజు గౌడ్, తోర్పునూరి అశోక్ గౌడ్, అంబాల తరుణ్ గౌడ్, పల్లె రాకేష్ గౌడ్, బొల్లిపల్లి వెంకటేష్ గౌడ్, కొత్త రామ్ చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్బీ నగర్ చౌరస్తాలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ







ఎల్బీనగర్, డిసెంబర్ 14, (నగర నిజం): ఎల్బీ నగర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన వీరుడు, చక్రవర్తి, బహుజన నాయకుడు, 33 కోటలను జయించిన మహావీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్ కనకమామిడి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోబిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవికుమార్, బి.ఎన్.రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ కో–చైర్మన్ కూరెళ్ళ వేములయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగోని నగేష్ గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బోయేపల్లి శ్రీలత గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయపల్లి శేఖర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బందారం అనిల్ గౌడ్, మఠ్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, బింగి భరత్ గౌడ్, జైహింద్ గౌడ్, నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, శ్రావణ్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితర గౌడ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట చరిత్ర, ఆయన చూపిన ధైర్యసాహసాలు, బహుజనుల కోసం చేసిన త్యాగాలు అనన్యసాధారణమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణతో బహుజనుల ఆత్మగౌరవం మరింత పెరిగిందని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



ఎల్బీనగర్, డిసెంబర్ 14, (నగర నిజం): గౌడ సంఘం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులు పల్లె గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎల్బీనగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ స్పీకర్ కనకమామిడి స్వామి గౌడ్, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. పాపన్న గౌడ్ బహుజన సమాజానికి ఆదర్శమని, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలు ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ పాల్గొని, బీసీ వర్గాల ఐక్యతతోనే సామాజిక న్యాయం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు విజయ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, బాలగోని బాలరాజ్ గౌడ్, వజీర్ ప్రకాష్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, దుర్గయ్య గౌడ్, ఏలికట్టే విజయ్ కుమార్ గౌడ్, బైరు శేఖర్ సాంబశివ గౌడ్, కూరెళ్ల వేములయ్య గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, బండి సాయన్న గౌడ్, మాదగోని వెంకటేష్ గౌడ్, బత్తిని సురేందర్ గౌడ్‌లతో పాటు మహిళలు నీరజ గౌడ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కెరియర్ గ్రోత్‌పై ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో జాతీయ ఆన్లైన్ వెబినార్










హయత్‌నగర్, డిసెంబర్ 14,(నగర నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లోని కళాశాల గ్రంథాలయ విభాగం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, కెరియర్ గైడెన్స్ సెల్, తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ మరియు గ్రాడ్ గురు సంస్థల ఆధ్వర్యంలో కెరియర్ గ్రోత్ నైపుణ్య అభివృద్ధి అంశంపై జాతీయ స్థాయి ఆన్లైన్ వెబినార్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు తెలిపారు. ఈ వెబినార్‌కు గ్రాడ్ గురు సంస్థ నుండి కర్నాటి ఆశ్రిత్ ముఖ్య వక్తగా ఆన్లైన్‌లో పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, టెక్నికల్ స్కిల్ బేస్డ్ ఉద్యోగాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ ఫేసింగ్, టెక్నికల్ స్కిల్స్‌లో నైపుణ్యం సాధిస్తే జాబ్ ఆఫర్లు పొందడం సులభమవుతుందని సూచించారు. వెబినార్ కన్వీనర్ మరియు కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 182 మంది విద్యార్థులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారని తెలిపారు. గూగుల్ ఫామ్ ద్వారా నిర్వహించిన క్విజ్‌లో పాల్గొన్న వారికి ఈ–సర్టిఫికెట్లు ఇమెయిల్ ద్వారా పంపించినట్లు చెప్పారు.ప్రధాన అతిథిగా హాజరైన డాక్టర్ మధు (ఐక్యుఏసి కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్) మాట్లాడుతూ, సరైన స్కిల్ సెట్‌తో ఉంటే ఎంప్లాయిమెంట్ అవకాశాలు సాధ్యమవుతాయని, లెర్నింగ్ ఆటిట్యూడ్ ద్వారా ఏ లక్ష్యమైనా సాధించవచ్చని అన్నారు. కో–కన్వీనర్ డాక్టర్ డి. మక్ల (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్) ఇంగ్లీష్ వంటి గ్లోబల్ లాంగ్వేజ్‌లో ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూలలో ఎఫెక్టివ్ ప్రెజెంటేషన్ ప్రాధాన్యతను వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని కెరియర్ గ్రోత్‌పై అడిగిన ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్స్ మరియు అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా సమాధానాలు అందించారని తెలిపారు. ఈ విధంగా జాతీయ ఆన్లైన్ వెబినార్ విజయవంతంగా ముగిసిందని కన్వీనర్ డాక్టర్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

## నేడు చేగుర్ ఉమ్మడి గ్రామంలో కన్హా శాంతివనానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు




షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేడు షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని ఉమ్మడి చేగూర్ గ్రామంలో కన్హా శాంతివనాన్ని సందర్శించనున్నారు. ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ నుంచి బయలుదేరి శాంతివనం అధ్యక్షుడితో భేటీ కానున్నారు. అనంతరం యోగా, వెల్నెస్ సెంటర్లను పరిశీలించనున్నారు.ఈ సందర్శన అనంతరం అమరావతికి తిరిగి వెళ్లనున్న సీఎం చంద్రబాబు, సాయంత్రం విజయవాడలో నిర్వహించే పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాలలో ఒకటిగా పేరుగాంచిన కన్హా శాంతివనానికి సీఎం రాకతో పరిసర ప్రాంతాల్లో భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు.

## మనోహరాబాద్ మండలంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు - విజేతల జాబితా



మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, డిసెంబర్, 14(నగర నిజం) :మనోహరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు గణనీయ విజయాలు సాధించారు. మండలంలోని గ్రామాల వారీగా విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.దండుపల్లి గ్రామంలో మరాఠి నాగరాజు టీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. జీడిపల్లిలో కృష్ణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. కాలకల్ గ్రామంలో నవ్య కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించారు. కొనపల్లిలో కళ్యాణ్ దాస్ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. కొండాపూర్ గ్రామంలో రాము కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. కుచారం చిత్ర గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. లింగారెడ్డిపేటలో పెంట గౌడ్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. మనోహరాబాద్ గ్రామంలో అనూష ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం సాధించారు. ముప్పిరెడ్డిపల్లిలో రాజ నర్సింహ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. పాలాట గ్రామంలో సాయికుమార్ టీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. రామయ్యపల్లిలో సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచారు. రంగయ్యపల్లిలో భాగ్యలక్ష్మి కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించారు. చెట్ల గౌరవం గ్రామంలో దివ్య టీఆర్ఎస్ పార్టీ తరపున గెలుపొందారు.వెంకటాపూర్ గ్రామంలో వెంకటేశం కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించారు. పరికికబండ గ్రామంలో ఠాగూర్ మోతిబాయ్ లక్ష్మణ్ సింగ్ విజయం సాధించారు. గోతోజి గూడెం గ్రామంలో నాగరాజు బీజేపీ పార్టీ తరపున గెలిచారు. పోతారం గ్రామంలో వినోద్ కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించారు.ఈ ఎన్నికల ఫలితాలతో మనోహరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం కనిపించింది. బీఆర్ఎస్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పలు గ్రామాల్లో విజయాలు సాధించి తమ ఉనికిని చాటుకున్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో జరిగిన ఈ ఎన్నికలు మండల రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కాలాకల్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించిన మహాలక్ష్మి ప్రొఫైల్స్ లిమిటెడ్ మేనేజర్ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, సిబ్బంది, కార్మికులు



మెదక్ బ్యూరో : మనోహరాబాద్ : కాలాకల్ మహాలక్ష్మి ప్రొఫైల్స్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో పాటు కంపెనీ సిబ్బంది, కార్మికులు కాలాకల్ గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములై బాధ్యతగా ఓటు వేసి, ఇతరులకు కూడా ఓటింగ్‌పై అవగాహన కల్పించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మెదక్ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 88.80 శాతం పోలింగ్ నమోదు



మెదక్ జిల్లా, 14 డిసెంబర్ 2025, (నగర నిజం) :గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లాలో నిర్వహించిన రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో మొత్తం 88.80 శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చేగుంట, మనోరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించారు.రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా సాగాయి. ఎనిమిది మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా 1,53,313 ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 శాతం పోలింగ్ నమోదైంది.మండలాల వారిగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. చేగుంట మండలంలో మొత్తం 32,197 ఓటర్లు ఉండగా 28,287 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ 87.86 శాతం పోలింగ్ నమోదైంది. మనోరాబాద్ మండలంలో మొత్తం 21,016 ఓటర్లు ఉండగా 18,988 మంది ఓటు వేశారు. 90.35 శాతం పోలింగ్ నమోదైంది. మెదక్ మండలంలో మొత్తం 21,056 ఓటర్లు ఉండగా 19,295 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.64 శాతం పోలింగ్ నమోదైంది.నార్సింగి మండలంలో మొత్తం 13,401 ఓటర్లు ఉండగా 11,928 మంది ఓటు వేశారు. 89.01 శాతం పోలింగ్ నమోదైంది. శంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం 29,888 ఓటర్లు ఉండగా 26,803 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.68 శాతం పోలింగ్ నమోదైంది. తూప్రాన్ మండలంలో మొత్తం 14,982 ఓటర్లు ఉండగా 13,181 మంది ఓటు వేశారు. 87.98 శాతం పోలింగ్ నమోదైంది.నిజాంపేట్ మండలంలో మొత్తం 20,323 ఓటర్లు ఉండగా 17,330 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.27 శాతం పోలింగ్ నమోదైంది. రామాయంపేట మండలంలో మొత్తం 19,793 ఓటర్లు ఉండగా 17,501 మంది ఓటు వేశారు. 88.42 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# చందానగర్ గ్రామ సర్పంచ్ మురళీకృష్ణ గౌడ్‌కు ఘన సన్మానం

## కొత్తూరు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,



షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల పరిధిలోని చందానగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తోక మురళీకృష్ణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

NN TV
TELANGANA
తెలుగు

# అంతారం సర్పంచ్‌గా జుట్టు రామస్వామి ఎన్నిక

## 76, ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులపై ఘన విజయం



చేవెళ్ల ,డిసెంబర్ 14 ,(నగరనిజం) ,:చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన జుట్టు రామస్వామి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. వృత్తిరీత్యా రిపోర్టర్‌గా పనిచేస్తున్న జుట్టు రామస్వామి, ఈసారి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో ప్రజల మద్దతు పొందారు. అంతారం గ్రామం ఎస్సీ రిజర్వ్ కావడంతో ఆయన పోటీకి దిగగా, ప్రజలు విశ్వాసంతో ఆయనకు పట్టం కట్టారు.ఎన్నికల్లో పోటీ తీవ్రంగా సాగినప్పటికీ, చివరికి జుట్టు రామస్వామి 76 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులపై విజయం సాధించారు. గ్రామ సమస్యలపై అవగాహన, ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండటం, నిజాయితీగల సేవా భావమే తన విజయానికి కారణమని ఆయన తెలిపారు.ఈ విజయం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, జుట్టు రామస్వామి తో పాటు కావాలి వెంకటేశ్ బాబు ను అభినందించారు. ఉప సర్పంచ్ గా కావలి వెంకటేశ బాబు ఎన్నికయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని జుట్టు రామస్వామి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



NN TV
TELANGANA
నగర నిజం